ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

• పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి) : అక్టోబర్ 24 : ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి లెవెల్-1, లెవెల్-2స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని రెణివట్ల, కోస్గి పట్టణం కడంపల్లి శివారుల్లో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. లెవెల్-1 స్థాయిలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయికి వెళ్లి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. బఫర్ జోన్ కింద ఉంటే ఆ జోన్ ౩౦ మీటర్ల దూరంలో ఉన్న ప్లాట్లను రెగ్యులర్ చేయాలని, బఫర్ జోన్ పరిధిలోనే ఉన్న ప్లాట్లను మాత్రం తిరస్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఇక లెవెల్-2 స్థాయిలో ఎంపీవోలు, ఎంపీడీవోలు అన్ని నిబంధనలు అనుసరిస్తూ ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఆమె వెంట వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు ఉన్నారు.

26న మద్దూర్‌కు సీఎం రాక

• హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

మద్దూరుకు చెందిన కాంగ్రెస్ నేత సతీశ్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 26న మద్దూరు వస్తున్నారు. ఈ సందర్భంగా మద్దూరు-నిడ్జింత మార్గంలో ఏర్పాటు చేసే హెలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ గురువారం పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కల్పించాల్సిన భద్రత చర్యల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

లక్ష్యం మేరకు కొనుగోళ్లు చేపట్టాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 24 : నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్ పెంచిందని, ధాన్యం సేకరణలో అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. బోనస్ వస్తుండడంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి పారదర్శకంగా కొనుగోళ్లు చేయాలన్నారు. అన్ని ఎలక్ట్రానిక్ కాంటాలకు తూనికల కొలతల శాఖ అధికారులు స్టాంపింగ్ చేయించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్, ఏడీఏ జాన్‌సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

కలెక్టర్‌ను కలిసిన పీయూ వైస్ చాన్స్‌లర్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 24: పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ కలెక్టర్ విజయేందిర బోయిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వర్సిటీలో జరిగే అభివృద్ధి పనులను వివరిస్తూ అదనపు ల్యాండ్ కావాలని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజులు విడుదల చేయాలని కోరారు. అంతకు ముందు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, పీయూ పీఆర్వో రవికుమార్, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలి

• బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వపల్లయ్య

పీయూ వీసీకి సమస్యలు నివేదిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 24: పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని పీజీ సెంటర్లు, మెయిన్ క్యాంపస్‌లో నూతన వసతి గృహాలు నిర్మించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వపల్లయ్య కోరా రు. పీయూ వీసీగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన జీఎన్.శ్రీనివాస్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ నాయకుడు భరత్‌బాబు, నాయకులు రామకృష్ణ, మహేశ్, వెంకటేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

కుర్వశ్రీనుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, అక్టోబర్ 24: బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు, కుర్వ శ్రీనును మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కుర్వశ్రీను కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవలే కోలుకొని తిరిగి దేవరకద్రకు వచ్చాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల శ్రీను ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల నాయకులు, ఆల యువసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు ఐటీ టవర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు

మహబూబ్‌నగర్ అర్బన్ అక్టోబర్ 24: జిల్లా కేంద్రంలోని దివిటిపల్లిలో నిర్మించిన ఐటీ టవర్, ప్రతిపాదితలో ఉన్న టాస్కిసెంటర్‌ను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గురువారం సందర్శించనున్నారు. అలాగే ఏటీసీ సెంటర్‌కు భూమిపూజతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

నిరుద్యోగ మహిళలకు నైపుణ్య శిక్షణ

జడ్చర్ల, అక్టోబర్ 24: నిరుద్యోగ మహిళలు, బాలికలకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ ఐటీఐ శిక్షణా కేంద్రంలో రెండేండ్లపాటు శిక్షణా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ బాలికలు, మహిళలు 14ఏండ్ల నుంచి 40ఏండ్ల వారు అర్హులని వెల్లడించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి మ్యానుఫ్యాక్షరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్షరింగ్, ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ విర్చువల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మ్యాచింగ్ టెక్నీషియన్స్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ రెండేండ్లు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

బాలానగర్, అక్టోబర్ 24: సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై తిరుపాజీ సూచించారు. గురువారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలతో విద్యావంతులు సైతం తరచూ మోసపోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలు, డెబిట్‌కార్డు, పాన్‌కార్డు, వివరాలు ఎవరికీ చెప్పరాదని తెలిపారు. అలాగే అపరిచితులు సెల్‌ఫోన్‌కు పంపించే లింకులు ఓపెన్ చేయరాదని, ఓటీపీలు చెప్పరాదని హెచ్చరించారు. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా.. డబ్బులు నష్టపోవడంతోపాటు, పోలీసు కేసుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

విద్యారంగ సమస్యల సాధనకు కృషి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 24 : విద్యారంగ సమస్యల సాధనకు ఏబీవీపీ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ నరేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నగర కార్యదర్శిగా సతీశ్, సహ కార్యదర్శిగా వెంకటేశ్, ఖేల్ ఇన్‌చార్జిగా శివరాజ్, హాస్టల్ ఇన్‌చార్జిగా ఓంకార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పూర్వ నగర కార్యదర్శి చరణ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

2న అయ్యప్ప మాలాధారణ

బాలానగర్, అక్టోబర్ 24: బాలానగర్ మండలం పెద్దాయపల్లి దుందుభీ వాగు తీరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో వచ్చే 2న అయ్యప్ప భక్తులకు మాలాధారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి తెలిపారు. గురువారం ఆలయ మండపంలో పాలకవర్గం సభ్యులతో సమావేశం నిర్వహించారు. అదే రోజున నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. గౌరవాధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వాడకంపై వ్యాసరచన

బాలానగర్, అక్టోబర్ 24: మనిషి నిత్యకృత్యంలో ప్రధానంగా మారిన సెల్‌ఫోన్ వాడకంలో విచక్షణ పాటించాలని ఎస్సై తిరుపాజీ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, బాలికల, బాలుర గురుకులాలు, జూనియర్ కళాశాల్లో సెల్‌ఫోన్ వాడకం.. లాభాలు, నష్టాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మనిషి జీవన విధానాన్ని వేగవంతం చేసిన సెల్‌ఫోన్ వాడకం ఇటీవలి కాలంలో మనిషి జీవితాన్నే మింగేసే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. పసిపిల్లలు మొదలు... వృద్ధులు సైతం సెల్‌ఫోన్‌కు బానిసలయ్యారని, సెల్‌ఫోన్ చేతులో ఉంటే చుట్టూ జరుగుతున్న వాస్తవాలను గుర్తించలేని పరిస్థితుల్లో జనం కొట్టుకుపోతున్నారని, సెల్‌ఫోన్ అధికంగా వాడడంతో సొంత సామర్థ్యాన్ని కోల్పోతున్నారన్నారు. మనిషి ఆరోగ్యాన్ని.. ఆలోచనాశక్తిని నాశనం చేస్తున్న సెల్‌ఫోన్ వాడకంలో ప్రతిఒక్కరూ విచక్షణ పాటించాలన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు V. Hanmappa Chary S/o Shankara Chary, age 28 years, Occ: Business, R/o H.No.1-35, Joulapur village, Makthal mandal, Narayanpet Dist. **Applicant/ Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.22, admeasuring 169.58 Sq. Yrds., within the land in Sy.No. 256/a/A, situated at Srinivasa Colony, Jaklair village sivar, Makthal mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.23, **West:** Plot No.21, **North:** Land of K. Yellappa, **South:** 20 ft wide road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Ippalapally గ్రామానికి చెందిన M. Sathish Reddy S/o M.YadiReddy, aged 47 years, Occ: Business, R/o H.No.3-22, Ippalapally Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of house No.13-174/1/E1/B, extent 300 sq. yards, plot no. 41 part & 42 in sy. no. 147/B, RCC roof plinth area 2370 sq. fts, block no. 13, situated at Badepally village, Jadcherla mandal, Mahabubnagar Dist.

హద్దులు : East : Plot No. 41 remaining part, **West:**Plot no.43, **North:** proposed road, **South:** Plot no. 45 & 46

K. CHANDRA MOULI B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mohammadabad మండలానికి చెందిన K. Gopal S/o Lingya Naik, aged 31 years, Occ: agriculture R/o H.No. 2-65/1, Mangampet thanda village, Mohammadabad mandal, Mahabubnagar Dist, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of house No. 1-19, an extent of 126.05 sq. yards, RCC roof plinth area 345 sq. fts., Tin sheet 365.86 sq. fts, situated within the limits of Mangampet thanda, H/o Mangampet village, Mohammadabad Mandal, Mahabubnagar Dist.

హద్దులు : East : House of Ramesh, **West:** Open plot of Santhosh, **North:** CC Road, **South:**House of Bujji Bai.

K. CHANDRA MOULI B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING (Estd.1997)
(Accredited by NAAC- UGC Autonomous Institution)
Affiliated to JNTUH, Hyderabad. Approved by : AICTE & Govt.of Telangana
Mahabubnagar-509001 (Non-Minority) www.jpnce.ac.in

TGPGECET-2024 1st YEAR M.TECH.SPOT ADMISSIONS IN DSCE & CAD/CAM ON 29.10.2024

Eligible candidates can attend the spot admission for leftover vacancies along with all original certificates. The details of not reported candidates are available in the College website. They should report for admission on or before 28.10.2024 otherwise their admission will be cancelled and the resultant vacancies will be filled during the Spot Admissions. The admissions will be made as per the guidelines of Convenor, TGPGECET-2024. For further details

Contact: 8886680025

PRINCIPAL

NALANDA COLLEGE OF TEACHER EDUCATION (B.ED)
MOLLEBOINPALLY, JADCHERLA, MAHABUBNAGAR (Dist.)-509301.
Contact: 7013950980, 9052953221, 7981709133, nalandaded@gmail.com

SPOT ADMISSION NOTIFICATION B.ED (2024-25

All The TS Ed.CET 2024 Qualified eligible candidates may apply for spot admissions into B.ED (2024-25) course for the non reported (03) leftover seats(16) on or before 29-10-2024 and attend the college office on 30-10-2024 at 11:00 am with the original certificates.

LIST OF NON REPORTED CANDIDATES

S.No.	HALLTICKET NO	CANDIDATE NAME	RANK	GENDER	ALLOTED CAT	METHODOLOGY
1	2425102727	SEEMA DANGWAL	3674	F	REG-SC-OU-GEN	BIOLOGICAL SCIENCES
2	2415104164	BOYA LALITHA	26694	F	REG-BCE-OU-GEN	BIOLOGICAL SCIENCES
2	2415702032	GUGULOTH MEENA	26156	F	REG-BCA-OU-GEN	SOCIAL STUDIES

Sd/- CORRESPONDENT

రైతులపై అక్రమ కేసులు సిగ్గుచేటు

• మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, అక్టోబర్ 24: రైతులపై అక్రమ కేసులు పెట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం సీజన్‌కు రైతుభరోసా ఇవ్వడంలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో చిన్నచింతకుంట మండలంలో నిరసన చేపట్టిన రైతులపై కేసులను నమోదు చేయడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడడం, భావ ప్రకటన చేయడం అందరి హక్కు అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే ప్రభుత్వం రైతులకు డబ్బులు ఎగ్గొడుతుందనే భయంలో ఉన్నారన్నారు. రైతులు సహాయం అడిగితే కేసులు పెట్టడం దేశంలో ఎక్కడాలేదన్నారు. కేసులు పెడితే రైతులు భయపడరన్నారు. రైతుల వెంట బీఆర్ఎస్ బాసటగా ఉంటుందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక మోసం చేయడం కాంగ్రెస్ నైజమని దుయ్యబట్టారు. రైతుభరోసా ఇచ్చేవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, తిరుతపయ్య, నర్సింహ యాదవ్, వెంకటరాజు, శివన్న, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భవిత విలీన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

దేవరకద్ర, అక్టోబర్ 24: మండలంలోని అంగవైకల్య విద్యార్థులు భవిత విలీన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవిత విలీన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఎంతమంది కేంద్రానికి వస్తున్నారని అడగడంతో కేంద్రంలో మొత్తం 18మంది విద్యార్థులు ఉన్నారని.. వారు ప్రతిరోజు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా అని ఐఆర్‌డీ టీచర్ అనురాధను అడిగి తెలుసుకున్నారు. అంగవైకల్య విద్యార్థులు ప్రతిరోజూ భవిత కేంద్రానికి ఏ విధంగా వస్తున్నారని అడగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం, సాయంత్రం విడిచిపెట్టి తీసుకెళ్తున్నారని తెలిపారు. అంగవైకల్య విద్యార్థులకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని, మరుగుదొడి ఏర్పాటు చేయాలని టీచర్ కోరారు. దీంతో ఎంపీడీవోకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎమ్మార్సీ కార్యాలయంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో బలరాం, ఎంపీవో శ్రీనివాసులు, ఎమ్మార్సీ శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

జడ్చర్ల కేజీబీవీని సందర్శించిన సీఎంవో

పరీక్షలను పరిశీలిస్తున్న సీఎంవో బాలుయాదవ్

జడ్చర్ల, అక్టోబర్ 24: మండలంలోని జడ్చర్ల కేజీబీవీ, మండలంలోని గుండ్లగడ్డతండా పాఠశాలను గురువారం జిల్లా సెక్టోరియల్ అధికారి(సీఎంవో)బాలుయాదవ్, జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎస్ఏ-1 పరీక్షల నిర్వాహణ తీరును పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎంవో మాట్లాడుతూ.. ఇంతవరకు జరిగిన పరీక్షల మార్కులను అప్‌లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని వంటిగదిని ఎప్పుడు క్లీన్‌గా ఉంచాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ హెచ్ఎంలు నదియా, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

ధన్వంతరి జయంతిని నిర్వహించాలి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 24: నాయీబ్రాహ్మణుల ఆరాధ్యదైవం, భారతీయ ఆయుర్వేదానికి మూల పురుషుడు భగవాన్ ధన్వంతరి జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పదించినట్లు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలరాజు తెలిపారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి దస్త్రం తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవి, ఉపాధ్యక్షుడు నర్సింహులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నియంత్రించాలి

ఊట్కూర్, అక్టోబర్ 24: యువత, సామాన్య ప్రజలు, (డ్రగ్స్), మద్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పర్యావరణ పరిరక్షణకు సంఘటితంగా కృషిచేద్దామని రిటైర్డ్ డీఈవో విజయకుమార్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సత్యశోధన పాదయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా కళాశాల, పాఠశాల విద్యార్థులతోపాటు గాంధీ యువజన సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సన్మానించారు. అనంతరం స్థానిక అంబేద్కర్, వివేకానంద విగ్రహాలకు శాంతి పరిరక్షణ కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నారాయణపేట, అక్టోబర్ 24: కర్ణాటకలోని మంగళూరులో ఈనెల 18,19,20 తేదీల్లో క్షేత్రస్థాయి(సౌత్ జోన్ లెవల్) గణిత విజ్ఞాన సంస్కృతి మేళాలో పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిరం విద్యార్థులు ప్రతిభ చాటారు. బాలవర్గంలో విద్యార్థి ప్రణవ్, కిశోకవర్గంలో నితిన్, అభిషేక్, చరణ్, మోనేష్, సాయి, అపూర్వ, శిరీషలు ప్ర తిభ చాటి ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. వీరిని గురువారం ప్రధానాచార్యులు దత్తూచౌదిరి ఇతర అధ్యాపక బృందం అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

ఘనంగా రఘుప్రేమ తీర్థుల జయంత్యుత్సవాలు

మహారథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట, అక్టోబర్ 24: పట్టణంలోని పరిమళాపురంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో గురువారం రఘుప్రేమ తీర్థుల 164వ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి సుప్రభాతం, నిర్మాల్యం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, హరిదాసు సంకీర్తనలతో మహా రథోత్సవం నిర్వహించారు. విద్వాన్ అనిల్‌దేశాయి, హరీశ్ ఆచార్యులు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రఘుప్రేమ తీర్థుల మహిమలు కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారి, భీంసేన్‌రావు, ప్రభంజన్‌రావు, పద్మనాభరావు, మంజునాథ్ జోషి, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీకల్లు దుకాణాలపై ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ దాడులు

మహమ్మదాబాద్, అక్టోబర్ 24: మండల కేంద్రంలో ఎనిమిది కల్తీకల్లు అమ్ముతున్న దుకానలపై గురువారం ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలో గతనెల నుంచి లైసెన్స్ ఉన్న కల్లు దుకాణా వ్యాపారులు కల్లు అమ్మడం మానేశారు. దీంతో కొందరు ఇతర గ్రామాల నుంచి కల్లు తీసుకొచ్చి మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రహస్యంగా దుకాణాలను ఏర్పాటు చేసి కల్లు అమ్ముతున్నారు. దీంతో గ్రామస్తులు ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అధికారులు చేరుకొని కల్తీకల్లు అమ్ముతున్న ఎనిమిది దుకాణాలను ధ్వంసం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అలాగే నిబంధనలకు విరుద్ధగా కల్లు తయారు చేసే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సీఐ కవిత తెలిపారు. గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు అమ్ముతున్న ఓ మహిళను అందుపులోకి తీసుకొని మిగతా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎక్సైజ్ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రతిగ్రామంలో పాఠశాల ఉండాలి

మక్తల్, అక్టోబర్ 24: ప్రతిగ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. అందులో భాగంగానే మక్తల్ మండలం ఎర్నాగన్‌పల్లిలో పాఠశాల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని జక్లేర్ క్లస్టర్ జీహెచ్ఎం చంద్రకళ పేర్కొన్నారు. కొంతకాలంగా పాఠశాల మూతపడడాన్ని గమనించిన ఎంఈవో అనిల్‌గౌడ్ ఆదేశాల మేరకు గురువారం గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి మాట్లాడారు. పాఠశాల పునరుద్ధరణకు చర్యలు చేపడుతామని తెలపడంతో గ్రామస్తులు సానుకూలంగా స్పందించడంతోపాటు విద్యార్థులను పాఠశాలకు పంపిస్తామని తెలిపారన్నారు. త్వరలోనే గ్రామంలో పాఠశాల పునరుద్ధరణకు కలెక్టర్, డీఈవో సహకారాలతో ఎర్నాగన్‌పల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. అనంతరం కాట్రేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను జీహెచ్ఎం పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి ఉన్నారు.

పకడ్బందీగా రాష్ట్రస్థాయి పోటీలు

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 24: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఎంఈవో కురుమూర్తి పేర్కొన్నారు. గురువారం అడ్డాకులలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పీడీలు, పీఈటీలతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఎమ్మెల్యే జీఎమ్మార్ కృషితో మండలంలోని రాచాలలో రాష్ట్రస్థాయి కబ్బడీ పోటీలను నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోసారి 28వ తేదీన అడ్డాకుల ఎమ్మార్సీలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మున్నూరు కాపులు ఐక్యతతో నడవాలి

ఊట్కూర్, అక్టోబర్ 24: మున్నూరు కాపులు హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం జిల్లా కన్వీనర్ శివరాంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి ఇంటి ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సంఘం నాయకులు జిల్లా కన్వీనర్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. అలాగే ఇటీవల డీఎస్సీలో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుడు చామకూర మహేశ్‌ను సంఘం ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ పీఏసీసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మున్నూరు కాపు సంఘం పట్టణాధ్యక్ష, కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పురాతన శివలింగానికి ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మాగనూరు, అక్టోబర్ 24: మండలంలోని కొల్పూర్‌లోని పురాతన శివలింగానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ఐదో వార్డులోని దొరకోటలో పురాతణ శివాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మించారు. శివలింగాన్ని నూతనంగా ప్రాణప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో రాయిచూర్ సోమార్పేట్ వీరమట పీఠాధిపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి, కొల్పూర్ లిఫ్ట్ అధ్యక్షుడు స్వామిగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక

క్రీడాకారులను అభినందిస్తున్న అధ్యాపకులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 24: వచ్చేనెల 1 నుంచి 5వ తేదీవరకు బెంగళూర్‌లోని క్రైస్ట్ యూనివర్సిటీ జరిగే సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులు అబ్దుల్ రాఫే, రియాన్ మొహమ్మద్ షేక్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. సౌత్‌జోన్‌కు ఎంపికైన క్రీడాకారులను గురువారం అధ్యాపకులు రాములు, అరుణ్‌రెడ్డి, మహమ్మద్ ఇలియాస్, జనార్దన్‌రెడ్డి అభినందించారు.

29న బాస్కెట్ బాల్ జట్టు ఎంపికలు

అండర్-14, 17 ఉమ్మడి జిల్లా బాస్కెట్ బాల్ బాల, బాలికల జట్ల ఎంపికలను ఈనెల 29న జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శారదాబాయి గురువారం ప్రటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు చదువుతున్న పాఠశాల బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9985793067 సంప్రదించాలన్నారు.

బీటీ నిర్మాణానికి రోడ్డు పరిశీలన

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

మాగనూరు, అక్టోబర్ 24: మండల కేంద్రం నుంచి అచ్చంపేట శివారు వరకు నాలుగు కిలోమీటర్ల మేరకు బీటీ నిర్మించేందుకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కల్యాణ్ రెడ్డి గురువారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి అచ్చంపేట శివారు వరకు నాలుగు కిలోమీటర్ల వరకు బీటీరోడ్డు మంజూరైందని పేర్కొన్నారు. పనులు చేపట్టేందుకు రూ.3.80కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రోడ్డు పరిశీలన చేసినట్లు వివరించారు. మండల కేంద్రంలోని చెరువు కట్టపై బీటీరోడ్డు నిర్మించేలా చూడాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ మారుతి, ఈఈ హీర్యానాయక్, ఆనంద్‌గౌడ్, ఆనంద్, శివరాంరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక


ఉత్సవ కమిటీని సన్మానిస్తున్న నాయకులు

నవాబ్‌పేట, అక్టోబర్ 24: మండల కేంద్రంలోని సేవాలాల్ భవన్‌లో సేవాలాల్ ఉత్సవ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా నీల్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహనాయక్, గౌరవాధ్యక్షులుగా చందర్‌నాయక్, లింబ్యానాయక్, రాజునాయక్, ఉపాధ్యక్షులుగా శంకర్‌నాయక్, తారాసింగ్‌నాయక్, గోవింద్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్ తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చందర్‌నాయక్, తులసీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదవిద్యార్థులకు సహాయమందించాలి

హన్వాడ, అక్టోబర్ 24: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేదవిద్యార్థులకు తమవంతు సహాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని ఎంఈవో గోపాల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కిష్టంపల్లి గేటు వద్ద ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బుద్దాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, హెచ్ఎం పాల్గొన్నారు.